# కలియుగదేవుళ్ళ చీకటిలీలలు

ఉలిక్కిపడ్డాడు కిత్తన్న.

రాతివప్టా మీద చలికి ఒణుకుతూ కాళ్ళు ముడుచుకు కూర్చున్న కిత్తన్న ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు.

అర్ధరాత్రి!

అమావాస్య చీకటి రాత్రులు. శీతాకాలపు రోజులు. మంచు ముద్దలా దట్టంగా కురుస్తోంది. ఎక్కడా నర సంచారం లేదు. ఊరంతా గాఢ నిద్రలో ముసుకుతన్ని పడుకొని ఉంది.

హవేలీ బిల్డింగ్‌లో నైట్ వాచ్‌మన్‌గా ఈరోజు కిత్తన్నకు డ్యూటీ పడింది. వారానికి ఓ సారన్నా హవేలీ బిల్డింగ్‌లో వాచ్‌మన్‌గా కిత్తన్నకు డ్యూటీ తప్పక పడుతుంది.

పనేమీ అంతగా ఉండదు. కానీ, రాత్రంతా మెలకువతో ఉండాలి. గంట...గంటకు కచేరి దగ్గరకు వెళ్లి గంటలు కొట్టాలి. ఆ గంటలు ఊరు......ఊరంతా మార్మోగాలి. అయిదు నిమిషాలకోసారి హవేలీ బిల్డింగ్... కచేరీ చుట్టి రావాలి. హవేలీ బిల్డింగ్‌లోని మోటారు షెడ్డుకు కాపలా కాస్తూ......కచేరిలో ఆఫీసు ఫైల్సుని...దేవుడి ధనాగారాన్ని ఓ కంట కని పెడుతూ రాత్రంతా అప్రమత్తతగా ఉండాలి.

అంతకు ముందే అలా తిరిగి వచ్చి రాతి వప్టా మీద కాళ్ళు ముడుచుకు కూర్చున్నాడు కిత్తన్న. ముసలి ప్రాణం కావడం వలన... చలికి తట్టుకోలేక ఒణుకుతూ ముడుకుల మధ్య తల ఆన్చి కళ్ళు మూసుకున్నాడు.

కిత్తన్న కళ్ల నిండా కొడుకే నిండిపోయాడు.

ఎదిగొచ్చిన కొడుకు ఆదుకుంటాడనుకుంటే... ఆడి బతుక్కే ఆసరా దొరకటం లేదు. పెళ్లి చేస్తే బాగుపడతాడని... భార్యత వంట పడుతుందని... ఏ కూలో-నాలో చూసుకుంటాడని తలపోసి...తన తల తాకట్టు పెట్టి పెళ్లి చేస్తే ఏమైంది? ఇద్దర్నీ తన బుజాల మీదే మోయాల్సి వస్తోంది. తనకా రోజులు దగ్గర పడుతున్నాయి. ఇటు కాటికి కాలు చాపుకుకూర్చున్నాడు తను. అటు ఆఫీసుకు తనకీ నెల రోజుల సంభంధమే ఉంది. తనకసలే జీతం అంతంతమాత్రం. అందులో సగానికి సగం జరిమానాగా జీతంలో సగం జీతం తెగిపోతోంది. ఇక తనేం తింటాడు? తన మీద ఆధారపడ్డ వాళ్ల కేం పెడతాడు?

తాను రిటైర్ అయితే...?

తను...వాళ్ళిద్దరూ ఏ ఏట్లో కలిసిపోవాలి?

తను పోయాకైనా వాడికి బుద్ధి వస్తుందో...... రాదో?!

కిత్తన్న జీతమంతా చేయని తప్పులకి జరిమానాగా - అధికారుల జులుంకి జుల్మానాగా ఖర్చయిపోతోంది.

నెల్లాళ్ల కష్టాన్ని తనది కాని నేరానికి శిక్షగా... నిరూపణ కాని నిర్ణయానికి కట్టుబడి...నెత్తురు ఇంకించి...చెమటలు కక్కి సంపాదించే జీతాన్ని పెద్దల అధికార దర్పానికి ధారపోస్తూ ఎవరైనా ఎలా కుమిలి పోకుండా ఉండగలరు? ఆ క్షణం కిత్తన్నకి నెత్తురు ఉడికిపోయింది.

జరిగిన సంఘటనలు ఎలా తనని...తన బ్రతుకుని కృంగదీసాయో కిత్తన్న కళ్లముందు కదిలి కరిగి పోతున్నాయి. అలల్లా తేల్తున్న జ్ఞాపకాలు కలల్లా మాయమౌతున్నాయి.

* * *

ఆరోజు-

టి.టి.డి. గెస్ట్‌హౌస్ దగ్గర కిత్తన్నకు డ్యూటీ పడింది. ఉదయం ఆరు గంటల నుండీ సాయంత్రం అయిదు గంటల వరకూ గెస్ట్-హౌస్ దగ్గరే ఉండాలి.

గదుల్లో దిగే యాత్రీకులకు గదుల తాళాలు తీసి వాళ్ళ గదుల్లో సామాను సరి చేసి వాళ్ళకు అప్పగించాలి. మళ్లా వాళ్లు కాళీ చేసి వెళ్లిపోయేటప్పుడు గదుల్లో వస్తువులు సరిపోయిందీ...లేనిదీ తనిఖీ చేసుకొని తాళం వేసి ఆ తాళం గుమస్తాకి అప్పగించాలి.

ఆ మర్నాడు దేవస్థానం ట్రస్టుబోర్డు మీటింగ్ ఉందని ముందు రోజే శ్రీకాకుళం నుండి ట్రస్టు బోర్డు మెంబరు కూర్మాచార్యులు వారు టి.టి.డి. గెస్ట్‌హౌస్‌లో దిగారు.

ఆయనకి కావలసినవి సమకూర్చడానికి గానూ కిత్తన్నకు ఎగ్‌స్ట్రా డ్యూటీ అప్పగించారు. ఆయన పిలవమన్న వాళ్లను పిలుస్తూ...తెమ్మన్న వస్తువులు తెస్తూ... ఆఖరికి ఆయన పక్క మీద వాలివ వరకూ కాపలా ఉండవలసి వచ్చింది కిత్తన్నకు.

కూర్మాచార్యుల వారికి వారు తెమ్మన్న మందు సీసాలు అందించి...ఆయన అవి సేవించి శయనించిన తర్వాత కిత్తన్న ఇంటికి వెళ్లిపోయాడు.

మర్నాడు ఉదయం గెస్ట్‌హౌస్‌కు వచ్చేసరికి కూర్మాచార్యుల వారి గదిలో ఈవోగారూ సెక్షన్ సూపరింటెండెంట్‌లు అందరూ గుంపుగా మూగి ఏదో మాట్లాడుకుంటున్నారు.


కూర్మాచార్యులగారు కిత్తన్నను చూసి... "ఇదిగో!మహానుభావుడు ఇప్పుడు వస్తున్నాడు...ఏదిరా! ఏది. నా టేప్ రికార్డర్ ఏది. ఎక్కడ దాచావ్! ఏం చేసావ్!" అన్నారు కోపంగా...కిత్తన్నను నిలదీస్తూ...!

కిత్తన్నకి మతిపోయింది.

అతని టేప్ రికార్డర్ తనకెందుకూ?


"అదేంటండయ్యా! మీది నాకెందుకూ? దాని సంగతి నాకు తెలీదండయ్యా! నాకేం తెలీదు బాబయ్యా! కావలస్తే ఆ భగవంతుడి మీద ప్రమాణం చేస్తాను బాబయ్య, నాకేం తెలీదు" కిత్తన్న దాదాపు ఏడుస్తూనే అన్నాడు.

"నోర్ముయ్‌రా! రాస్కెల్! నాదగ్గర నంగనాచి కబుర్లాడకు. నీ నిర్వాకానికి ఆ రాతి విగ్రహం సాక్ష్యమా? నీ పప్పులు నా దగ్గరుడకవ్! ఈవోగారూ! రాత్రి నేను పడుకొన్న వరకూ ఏడు తప్ప ఇంకెవరూ లేరు. ఏడే నా టేప్ రికార్డర్ దొంగిలించాడు. ఏం చేస్తారో? ఏమో? నాకు నా టేప్ రికార్డర్ కావాలి. అదీ బోర్డు మీటింగ్ ప్రారంభించే ముందర నా ముందు టేప్ రికార్డర్



ఉండాలి. కొత్తది కొంటారో? వీడ్ని కొట్టో...తిట్టో ఓ దారికి తీసుకు వస్తారో! నాకనవసరం''.

# ఇందూరమణ



# ఘోరకలి

ఈవోగారికి ఏం చేయాలో పాలుపోవటం లేదు.

కూర్మాచార్యులుగారు ఎవరో కాదు, దేవాలయం ట్రస్టుబోర్డు మెంబరు. ఆయనగాని ఈ విషయం 'బోర్డు'లో పెడితే...తన పరిపాలన ఎలా ఉందో...తను సిబ్బందిని ఎలా నడిపించగలుగుతున్నాడో... ఎవరికి తోచినట్టూ వాళ్లూ మాట్లాడుతారు.

తన అసమర్థత గురించి కమీషనర్‌కు రిపోర్టు పంపినా పంపుతారు.

ఈవోకి ఆ ఆలోచన మదిలో మెదలగానే కూర్మాచార్యుల వారికి క్షమాపణ చెప్పి అప్పటి కప్పుడు కొత్త టేప్ రికార్డర్ కొని తెప్పించి ఇచ్చారు.

ఆ ఖర్చు కిత్తన్న జీతంలో నెలనెలా వసూలు చేయ డానికి తీర్మానించి ఆఫీసు ఆర్డర్ కూడా పాస్ చేసేసారు.

అసలు నిజం!

తన వియ్యంకుడితో...తన హోదా చూపిస్తానని పందెం వేసిన ఫలితంగా పాత టేప్ రికార్డర్ బ్యాగ్‌లో దాచేసి పోయిందని తను ఒక్క మాటంటే...దేవస్థానం...దేవస్థానం ఎలా గడగడలాడుతుందో ఉదాహరణ చూపిస్తానన్న కూర్మాచార్యుల పంతం నెగ్గింది.

కానీ, ఈ ఘోరానికి పర్యవసానంగా కిత్తన్న ఎలా ఎదురు తిరుగుతాడో? ఎవరూ గ్రహించలేకపోయారు? ఊహించలేక పోయారు?. ఆ క్షణం-!

* * *

ఇంకోసారి-

పురూరవ సత్రంలో అద్దెకు దిగిన వాడెవడో సీలింగ్ ఫేన్ విప్పకొని వెళ్లి పోయాడు. ఒక్కరోజు అద్దెకు తీసుకున్న గది రెండు రోజులు కావస్తున్నా ఖాళీ చేయకపోవడంతో తాళం వేసున్న గది తాళం పగలగొట్టి గది తలుపులు తెరిచి చూస్తే ఇంకేముంది?

గదిలో సీలింగ్ ఫేన్ కనిపించలేదు.

ఆ ఫేన్ పోవడానికి పరోక్షంగా డ్యూటీలో ఉన్న కిత్తన్నే కారణమని నిర్ణయించి జరిమానా క్రింద ఫేన్

ఖరీదుతో పాటు గది అద్దెకూడా కిత్తన్న జీతంలో నెలనెలా రికవరీ చేయమని ఆఫీసు ఆర్డర్.

అప్పుడూ కిత్తన్న నోరెత్తలేదు.

పై వాళ్ళు చేసిన తప్పులకి తనే బాధ్యుడవుతున్నాడు. భగవంతుడనేవాడు ఉన్నాడో? లేడో? ఉంటే-తన క్రింద...తన నీడలోనే ఇంత ఘోరం జరుగుతుంటే ఎలా చూస్తూ ఊరుకుంటున్నాడో...?

అప్పట్నుండీ కిత్తన్నని ఇబ్బందులు ఒక్కొక్కటీ చుట్టుముట్టసాగాయి.

మొట్టమొదటి సారి కిత్తన్న కన్న కొడుకు విషయంలో బాధపడ్డాడు.

తను మాలీగా చేరి కూలి పని చేసి సంపాదిస్తుంటే తిని బలాదూర్‌గా తిరగడం నేర్చుకున్నాడు కొడుకు.

వీణ్ణి కన్న మరుక్షణం కన్ను మూసిన పెళ్లాం గురించి కూడా తాను బాధపడలేదు. వీణ్ణి పెంచడం ఎలారా భగవంతుడా? అని కూడా తను ఆలోచించలేదు.

నెల్లాళ్లూ తను పడ్డ శ్రమ పై వాళ్ల అక్రమానికి... ...అన్యాయానికి నాశనమై పోయినా తను బాధపడలేదు.

నీడనిచ్చిన దేవుడే కష్టగట్టి ఇబ్బందుల్లో ఇరికిస్తున్నాడని సరిపెట్టుకొని పూరుకున్నాడు. తన బాధంతా వీడికోసమే!

కొడుకును స్థిర పరచాలని పెళ్లి చేసాడు. కానీ, వాడు స్థిరపడ లేదు సరికదా, తన మీదే పడ్డారు ఇద్దరూ!

ఇద్దరం ఎలాగో సరిపెట్టుకు బ్రతుకుతున్న సంసారంలోకి మూడో మనిషి......అదీ ఆడపిల్ల వచ్చి చేరేసరికి ఖర్చులు సగానికి సగం పెరిగిపోయాయి. జీతం ముందు కంటే సగానికి సగం కటింగ్‌ల రూపంలో తగ్గిపోయింది. తన వయసు చూస్తే రోజు రోజుకూ తరిగిపోతోంది. సర్వీసు కూడా దగ్గర పడింది.

అయినా, కిత్తన్న బాధపడటం లేదు. భగవంతుడి సేవలో ఈ శేష జీవితాన్ని గడిపేయాలని నిర్ణయించుకున్నాడు.

కానీ, కిత్తన్న అనుకున్నట్టూ ఏదీ జరగ లేదు.

* * *

రాతి చప్టామీద కాళ్లు ముడుచుకొని రెండు ముడుకుల మధ్యా తల ఆన్చి కళ్లు మూసుకు కూర్చున్న కిత్తన్న ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు.

గడియారం అలారం మ్రోతకి ఉలిక్కిపడి ఇహానికి వచ్చాడు.

హవేలీ బిల్డింగ్ లోపలకు వెళ్లి గడియారానికి 'అలారం' మళ్లా పెట్టి 'కీ' ఇచ్చి టేబుల్ మీద పెట్టాడు.

వాచీ వైపు ఓసారి తేరిపారా చూసాడు కిత్తన్న

రెండు గంటలయింది.

కచేరీ దగ్గరకు గబగబా వెళ్లి గంట స్తంభానికి వ్రేలాడదీసి ఉన్న ఇనుప పళ్లెం మీద సుత్తితో బలమంతా ఉపయోగించి రెండు గంటలు కొట్టాడు.

సుత్తి క్రింద పెట్టి హవేలీ బిల్డింగ్‌కు రావాలని వెనక్కి తిరిగాడు కిత్తన్న

'కెవ్వున' అరవారెవరో!

## వాడని పూవు

పూయమంటే పూవు పూయదు
కురవమంటే వాన కురవదు
నిలవమంటే గాలి నిలవదు
ఆగమంటే కాలం ఆగదు
మనోలతకు పూసిన పూవు
రాలిపోదు వాడిపోదు.

ఆర్.వి.ఎస్.సుందరం

ఆ కేక వినిపించిన దిశ టార్చి ఫోకస్ చేసుకుంటూ వెళ్లాడు.

కచేరీ వెనుక భాగం!

చీకట్లో ఎవరో ఇద్దరు పెనుగులాడుతున్నారు.

టార్చి ఫోకస్ వారి మీద వేసి చూసాడు.

పాపం ఎవరో అమ్మాయిని...ఎవడో దుర్మార్గుడు బలవంతం చేస్తున్నాడు. గభాలున అక్కడకు పరిగెట్టుకు వెళ్లాడు కిత్తన్న.

ఆ ఇద్దర్నీ చూసి స్థాణువైపోయాడు కిత్తన్న.

ఆమె ఎవరో కాదు. కచేరీలో పన్జేస్తున్న పని మనిషి. భర్తపోయిన కారణంగా ఆమెకి ఉద్యోగం ఇచ్చారు. మంచి యవ్వనంలో ఉంది. ఆమెకి ఎవరూ 'నా' అనే వాళ్ళ లేక ఆఫీసు వెనుక భాగంలో ఖాళీగా ఉన్న ఓ చిన్న గదిలో ఉంటోంది.

ఆమె ఆ కచేరీ గదిలో ఉంటానని అర్జీ పెట్టుకుంటే 'ఈవో'గారు కూడా అంగీకరించారు.

అతను ఎవరో కాదు. దేవస్థానానికి ఈవోగారు తర్వాత అధికారి ఆఫీసు సూపరింటెండెంట్.

"సూపర్నెంటుగోరీయాలప్పుడు ఇక్కడకు వచ్చినారెందుకబ్బా!" కిత్తన్న మనసులోనే అనుకున్నాడు.

"ఏరా? కిత్తన్నా?! నువ్వెందుకొచ్చావిక్కడికి. వెళ్లు వెళ్ళి నీపని చూసుకో!" అతని గొంతు త్రాగిన మైకంలో మాట్లాడుతోంది.

"అదికాదు బాబయ్యా! తమరు తప్పుచేస్తున్నారేమో"

"నోర్మోసుకుపోరా! పో!" ఈ విషయం ఎవరికైనా చెప్పావా? నీ...నీ...పని పడతా జాగ్రత్తా!" అంటూ తూగుతూ వెళ్లిపోయాడు.

ఆ అమ్మాయి దిగంబరంగా అలాగే వెల్లకిలా పడుకొని ఉంది. ఆమెకు దగ్గరగా వెళ్లి ప్రక్కన పడున్న చీర తీసి ఆమె మీద కప్పాడు కిత్తన్న.

కిత్తన్న కళ్లల్లోకి చూడ్లేక మౌనంగా ఏడుస్తూ తలదించుకొని చీర శరీరం చుట్టూ చుట్టుకుంది ఆమె.

"పద! లోపలకు వెళ్లి పడుకో!" అని ఆమెను లేవనెత్తి గదికి చేర్చి హవేలీ బిల్డింగ్‌కు చేరుకున్నాడు

కిత్తన్న కెందుకో మెదడు మొద్దుబారిపోయింది.

ఆ రాత్రంతా ఆ అమ్మాయిని తలచుకొ బాధపడుతూ కాలం గడిపేసాడు కిత్తన్న. ఆ క్షణం మరిక కొడుకు గుర్తుకు రాలేదు కిత్తన్నకు.

ఆ అమ్మాయిని...ఒంటరిగా చూసి మృగంలా ఆమెని ఆక్రమించుకున్న సూపర్నెంటు కళ్లల్లో మెదిలినప్పుడు అనుకునేవాడు కిత్తన్న.

ఈ పాడుద్యోగం మానేస్తే బావున్నేమో!" అని.

అదే పరిస్థితి సంభవిస్తుందని కిత్తన్న ఆ క్షణం ఊహించలేదు.

* * *

ఆ మర్నాడు-

దేవాలయంలో నైట్ డ్యూటీ పడింది కిత్తన్నకు.

కిత్తన్నతో పాటూ ఇంకో పదిమంది కూడ ఉంటారు నైట్ డ్యూటీ వాళ్లు.

కిత్తన్న ఆండాళ్ సన్నిధి దగ్గర కాపలా కాస్తూ కూర్చున్నాడు. ఒక్కొక్కరూ ఒకోమూల కాపలా కాస్తూ కూర్చున్నారు.

కిత్తన్నే అప్పుడప్పుడూ దేవాలయమంతా చుట్ ముట్టి వస్తున్నాడు. అందరూ ఎక్కడివారక్కడ నిద్ర పోతున్నారు. పేరుకు...పనికి అందరూ కాపలా దార్లైనా ఎవరూ మెలుకువగా లేరు.

కిత్తన్నకి మాత్రం నిద్ర పట్టటం లేదు. క్రిత రాత్రి ఆ అమ్మాయికి జరిగిన అన్యాయమే కళ్ల కదులుతోంది.

ఇప్పుడు...ఈ రాత్రి...ఈ క్షణం ఆమె ఎ ఉందో? మళ్లా...ఈ రాత్రి కూడా...ఆ దుర్మార్గుడు...ఆమె మీదకు 'దాడి' చేసాడేమో!ఏమో!

ఆ ఆలోచన రావడంతో కిత్తన్నకి ముచ్చెమట పోసాయి. గుండె ఒక్కసారి భయంతో జలదరించిం

ఒంటరి ఆడది ఈ దేశంలో ఇలాగే బ్రతు తోందా?

క్షణం కునుకు తీద్దామని సన్నిధి అరుగు మీ మేనువాల్చాడు కిత్తన్న. కళ్లు మూసుకున్నా నిద్ర మాత్రం దరిచేరటం లేదు.

బద్ధకంగా ఒళ్లు విరుచుకొని స్వామి వారి సన్ని దగ్గరకు వెళ్లాడు.

అక్కడ-

ఆ దృశ్యం చూసేసరికి కిత్తన్నకు మతిపోయింది.

పదిమంది కాపలా దారులూ కర్రలు పట్టుక్ దేవుడి డిబ్బీలోకి దూరుస్తున్నారు.

కిత్తన్నకి విషయం అర్థం కాలేదు. దగ్గరకు వెళ్లాడ

కిత్తన్నను చూసి వాళ్లు ఒక్కసారి ఉలిక్కిప తేరుకున్నారు.

"నువ్వెందుకురా? ఇక్కడికి వచ్చావ్! నీ డ్యూ ఎక్కడో...అక్కడే ఉండు-పో!" అన్నాడొకడు.

"మీరేం సేత్తన్నారో అని వొచ్చాను!" కిత్త అన్నాడు.

"నీ కెందుకురా కిత్తన్న! ఈ విషయంగాని ముఖ బైట పెట్టావా? నీ పని సరి. నీ ఉద్యోగం ఊడ తుంది". డిబ్బీలో నుండి కర్ర బైటకు తీస్తూ అన్నా డొకడు. కర్రమ ట్టు వందలు...వదులు...అయ

దులు...రెళ్లా... రూపాయలు ప్రేళాడుతున్నాయి.

అవన్నీ ఏరి ఓ మూల వేస్తున్నాడు అతను.

అప్పుడు చూసాడు కిత్తన్న.

ఆ కర్రలకి 'జిగురు' పూసి వుంది. ఆ జిగురు పూసిన కర్ర డిబ్బీల్లో దూర్చి బైటకు తీస్తున్నారు. తీస్తున్నప్పుడు ఆ కర్ర నంటుకొని నోట్లు బైటకు వస్తున్నాయి.

"ఘోరం!... ఉండండి. మీపని చెప్తాను" ఒక్కసారి కోపంగా అన్నాడు కిత్తన్న. ఆ క్షణం కిత్తన్న కళ్లల్లో నిప్పులు రాజుకున్నాయి.

"నోర్మూయ్‌రా! ఎవరికి చెప్తావ్! ఈవోగారికా? ఆయనకీ ఇందులో వాటా ఉంది. ఆయనకే కాదు. ఈ దేవస్థానంలో పెద్ద పెద్ద ఆఫీసర్లందరికి ఇందులో వాటా వుంది. మేమే కాదు. ఆ ట్రస్టు బోర్డు మెంబర్లూ దేవుడ్ని ఎలా తింటున్నారో నీకేం తెలుసు. పూజారులు దక్షిణ రూపంలో ఎంత ఆదా చేస్తున్నారో నీకు తెలీదు. ఇంద. ఈ వంద తీసుకో!పో! పోయి పడుకో!" నవ్వుతూ అన్నాడింకొకడు.

కిత్తన్నకి నోట మాట రాలేదు. అప్రయత్నంగా గర్భగుడిలోకి చూసాడు. దేవుడు కూడా నేనీ దృశ్యం చూస్తున్నా నన్నట్టూ చూస్తూ నవ్వుతూ కన్పించాడు కిత్తన్నకి. దేవుడి పెదవుల మీద చిర్నవ్వు మెరుస్తోంది. దానర్థం ఎవరికెరుక?

"భగవాన్! నీ కళ్ల ముందు ఇంత ఘోరం జరుగుతూంటే చూస్తూ కూర్చున్నా వేమయ్యా!" కిత్తన్న గుండె ఆక్రోశించింది. చేతిలో ఉన్న వంద రూపాయల నోటుని నలిపేసి అక్కడే పడేసి ఆండాళ్ సన్నిధికి చేరుకున్నాడు కిత్తన్న.

* * *

కిత్తన్నకంతా అయోమయంగా ఉంది.

భగవంతుడి బంటులై బ్రతుకుతూ ఆ స్వామికే వెన్నుపోటు పొడుస్తున్నారు. తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టటం అంటే ఇదేనేమో!

కిత్తన్నకీ ఉద్యోగం...ఈ ఊరు...ఊబిలా తోస్తోంది.

ఇక్కడ నుండి దూరంగా...ఎక్కడికైనా పారిపోతే బావున్ననిపిస్తోంది. ఈ 'ఘోరకలి'ని తిలకిస్తూ తనూ పాపిగా మిగలకూడదు.

నేరం చేయకపోయినా...చూడడం కూడా నేరమే!

ఆ ఆలోచన కలిగిన క్షణంలోనే కిత్తన్నకి ఆ అమ్మాయి గుర్తొచ్చింది. ఆమె గుర్తుకు రావడంతో కిత్తన్న ఓ దృఢ నిర్ణయానికి వచ్చాడు.

నెమ్మదిగా లేచి అడుగులో అడుగు వేసుకుంటూ ఇప్పుడు ఆ పది మంది ఏం చేస్తున్నారో చూద్దామనుకొని స్వామి వారి సన్నిధికి వెళ్ళాడు.

డిబ్బీల్లో దొంగిలించిన సొమ్ములెక్కపెట్టి కట్టలు కట్టి ఆ కట్టలన్నీ ఓ మూట కట్టి బుజాన వేసుకు బయలు దేరారందరూ.

వాళ్లను అనుసరించాడు కిత్తన్న.

ఘాట్‌రోడ్డు దగ్గరకు వెళ్లి రోడ్డు క్రింద మదుంలో దాచి బైటకు వచ్చారు. కిత్తన్న వాళ్లకు కనిపించకుండా నక్కి దాక్కున్నాడు. వాళ్లు చుట్టూ ఓ సారి పరికించి చూసి దేవాలయానికి వెళ్లిపోయారు.

కిత్తన్న నెమ్మదిగా లేచి వెళ్లి మదుం క్రిందకు దిగి డబ్బు మూట తీసాడు.

"భగవాన్! నన్ను క్షమించు!" మనసులోనే దేవుణ్ని స్మరించి ఆ మూట పట్టుకొని పరుగందుకున్నాడు.

ఇప్పుడు కిత్తన్న మనసులోనూ...ఆలోచనలోనూ ఒకే వ్యక్తి మెదలుతోంది-ఆమె పనిమనిషి.

కిత్తన్నకి ఇప్పుడు కొడుకు గుర్తుకు రావటం లేదు. అన్యాయమవుతోన్న ఆ అమ్మాయి అతని కళ్ల నిండా నిండిపోయింది.

మెల్ల గుండా గెంతుకుంటూ అయిదు నిమిషాల్లో కచేరీ చేరుకున్నాడు.

కచేరీ వెనక భాగం చేరుకున్నాడు. గాభరాగా ఆమె గది దగ్గరకు వెళ్ళాడు.

గదిలో ఏవో మాటలు విన్పిస్తున్నాయి.

చెవులు రిక్కించాడు.

"బాబూ! సూర్యం! నన్ను వదిలెయ్యి నీ అక్కలాంటిదాన్ని. నన్నేం చేయకు నన్ను వదిలెయ్యి!". బ్రతిమలాడుతోంది ఆమె.

"నిన్ను వదిలెయ్యడానికా...ఇంత అర్ధరాత్రి...ఇలా పనిగట్టుకు వచ్చింది. నువ్వు ఉద్యోగంలో చేరిన దగ్గర నుండీ చూస్తున్నాను. నీ అందానికి దాసుడనై పోయాను. నేను బంట్రోతునని చూస్తున్నావా? కుర్రాడ్ని వయసు లో ఉన్నవాడ్ని అందగాడ్ని కూడా. నాకింకా పెళ్లి కాలేదు. నాకు పెళ్లయిన వరకూ నీతోనే ఉంటాను- రా!" అంటున్నాడు బంట్రోతు సూర్యం.

కిత్తన్నలో కోపం కట్టలు త్రెంచుకుంది.

మూల ఉన్న కర్ర తీసి పట్టుకున్నాడు. తలుపుల్ని కాలుతో బలంగా తన్నాడు.

తలుపులు రెండూ బార్లా తెరుచుకున్నాయి.

తలుపులు తెరుచుకున్న శబ్దానికి ఇద్దరూ ద్వారం వైపు చూసారు.

కిత్తన్నని చూసేసరికి సూర్యం అవాక్కయి పోయాడు.

"కిత్తన్నా!" అప్రయత్నంగా అన్నాడు సూర్యం.

"అవున్రా! నేనే!" అని కర్రతో సూర్యం తల మీద వరుసగా నాలుగు దెబ్బలు బలంగా వేసాడు కిత్తన్న.

కిక్కురుమనకుండా నేలకొరిగిపోయాడు సూర్యం.

"రా! అమ్మలూ!రా! నాతో వచ్చెయ్యి. నిన్ను నాకన్న కూతురికంటే మిన్నగా నా కళ్లల్లో పెట్టకు కాపాడతాను. ఈ ఉద్యోగం......ఈ ఊరు వదిలేసి ఎటైనా వెళ్లి పోదాంరా! ఇదిగో! డబ్బు! ఈ డబ్బు మనం బ్రతికి నన్నాళ్లూ హాయిగా తిని బ్రతకొచ్చు.రా బయలుదేరు!"

ఉద్రేకంతో ఊగిపోతూ కిత్తన్న అంటున్న మాటలు వింటూ శిలలా కూర్చుండిపోయింది ఆమె. ఆమె ఆ క్షణం తన పసుపు కుంకుమలు తీసేసుకున్న భర్త గుర్తుకు రాలేదు. కనిపెంచి పారేసిన తండ్రి గుర్తుకు రాలేదు.

కిత్తన్నలో గర్భగుడిలో ఉండాల్సిన దేవుడు కన్పిస్తున్నాడామెకు.

## స్పర్శ

ఒక కన్ను మూసేసి,
ఒక కన్నుతో చూసి,
ఊరకే నా ఎదను
ఉడికించబోకు!
నెలవంకలా నిలిచి,
అలవోకగా నవ్వి
వయసు వెలరాయని
మరిగించబోకు!
తాగితేనే నిషా!
తాకితేనే ఖుషీ!
అన్నారు ప్రేయసీ!

— డాక్టర్ నెల్లుట్ల.

